

# ఆమె మనసు

తనుఎలా మరువగలదు.

ఆరోజు తనకు బాగా గుర్తు.

తను మరచి పోదామన్నా మర లేదు తను చెనిపోయేవరకూ తనకు గుర్తు వు ంది. తన గుండెల్లో భద్రంగా దాచుకుంధి ఆస్మ తిని.

తనలో అలాంటి కోరికవున్నదని. తనకే తెలియదు. అతన్ని చూసేవరకు, ఆ సంఘ టన గుర్తుకువస్తే చాలు తనకు, ఆకలి ాహం ఏది తెలియదు. గంటలు తరబడి ఆ చించ గలదు అతని గురించి.

తలచుకుంటె ఇప్పుడు తనేనా ఇ ఆలో చించింది, అనిపిస్తుంది. ఎంత చ్చిగా ఆలోచించేది అతని గురించి ఒకప్పు .

మంచంపై పడుకుని తీరిగ్గా ఆలో ంచసా గింది ఆమె.

ఆ రోజు అంతబాగా గుర్తుండడానికి ారణం వినాయకచవితి. అందుకే, తనకు బా గుర్తు.

జైముతో సహాగర్తుంది తనకు.

సరిగ్గా రెండు గంటలవేళ, తను ఇంటి లోంచి వెళ్ళేటప్పుడు ఎండగానే వుంది. సాలార్‌జంగ్ మ్యూజియం వరకు చ్చింది. అప్పుడే కొద్దిగా, వర్షం మొదలై ంది. తను ఎంత తొందరగా నడిచినా బస్సువరకు బాగానే నడిచింది. తొందరగా బస్సు ఎక్కి హమ్మయ్య

అనుకుంటూ కూర్చుంది. అతను ఎవరోతనకు తెలియదు తనకుదగ్గరగా నిలుచున్నాడు.ఏమిటి ఇతను అనుకుంటు అతనివంక చూసింది. అంతే తన గుండె జల్లుమంది. విపరీతంగా కొట్టుకోసాగింది. తనకు ఏమిటోగావుంది. సన్నని వణుకు. మళ్ళీ ఒక్కసారి చూస్తే..

వద్దు, వద్దు, అనుకుంటూనే చూసింది, మళ్ళీ అంతే ఒక్క క్షణం తన మనసు స్వాధీనం తప్పింది. అతను తనకేసి అదేపనిగా చూస్తు న్నాడు. తనుపదహారు ఏండ్ల పడుచు అమ్మాయి కాదు. తనకు ముప్పైమూడు సంవత్సరాలు, చామనచాయ, కను,ముక్కుతీరు బాగుంటుంది.

నలుగురు పిల్లలకు తల్లితను. పెద్దమ్మాయి పెళ్ళీడుకు వచ్చింది. తనను ఒకసారి పరిశీ లించి చూసుకుంది. ఆకాశం కలరున్న చీర కట్టుకుంది, పింకు కలరు అంచువున్న జాకెట్టు వేసుకుంది. తలంటుపోసుకున్న జుట్టు ముడి వేసుకుని, పువ్వుపెట్టుకుంది వర్షంలో సగం తడిచింది. ఎందుకో అతని చూపు చాలా బాగుంది, హాయిగా...

స్పందన అంటే ఇదేకాబోలు, పెళ్ళయ్యి ఇన్ని ఏండ్లతర్వాతయినామళ్ళీ మళ్ళీ చూడా లనిపిస్తుంది.

మళ్ళీ అంతలోనే వద్దుఅనుకుంది. ఒక్కసా రిచూస్తే ఏమికాదు. అంటూ మనసు ఆరాట పడుతుంది. తలఎత్తిమెల్లిగా, పాదాలనుంచి పైవరకు, చూసింది. అంతే తనగుండె చేసి

# బి.రుక్మిణీదేవి



శబ్దం, తనకు వినిపిస్తుంది స్పష్టంగా. ఇంక చూడను. అంటూనే తలవాల్చుకు కూర్చుంది.

అతను తన ప్రక్కనుంచి జరుగలేదు. అతను జరగాలని ఆమెకూ అనిపించలేదు. ఇంతలో చిక్కడపల్లి వచ్చింది. తను దిగింది! తనవెనుక అతనూ దిగాడు. తనుకావాలని మెల్లిగా నడు సాగింది. అతను రెండు అడుగులు ముందుకు ళ్లాడు. వెనుకనుంచి పరీక్షగా చూసింది మళ్ళీ. డుగ్గా బలంగా తెల్లగా వున్నాడు. మంచి రీదు అయిన డ్రెస్సు. అతను తలత్రిప్పి ాసేడు.

అప్పుడు చూసింది. అతడి పెదవులు ఎర్రగా ంతబాగున్నాయి. అందం మొగవాళ్ళకు కూడా ఖ్యారం ఆడవాళ్ళకే కాదు అనుకుంది. గుమ్మం ందు ఆగింది తను.

అతను తలత్రిప్పి నవ్వి గబాగబా వెళ్ళిపో య్యాడు. ఆనవ్వు ఎంత బాగుంది, అనుకుంది. లాసేపు ఏపని చేయలేకపోయింది తను. లా... ఆలోచించగూడదు అని అనుకుంటూ లవిదిలించింది. సుమారు ఆరు గంటలు.

కూరలు కొనడానికి గుమ్మం దగ్గర నిలు ంది, తను. టినోపాలుకు గుర్తుగా తెల్లని స్సులో అతను వస్తున్నాడు.

అలాగే నిలుచుండిపోయింది. రెప్పవేయడం ర్చిపోయింది. గుండె వేగం పెరిగిపోయింది.

కూరలు కొనేది మరిచిపోయి, అలాగే
చుంది. అతను తనను దాటిముందుకు
వెనక్కు చూసేడు. తను ఇంకా అ
చూస్తుంది. అతను సందు తిరిగేటప్పుడు
వూపి వెళ్లిపోయాడు. తనకు
ముంచుకొచ్చింది.

మనసంతా దిగులుతో నిండిపోయింది.
తను..ఏమిటి ఆలోచిస్తున్నది, ఇలా ఆలో
గూడదు. చూడగూడదు. తప్పు..తనకు తె
కాని చూడకుండా వుండలేకపోతుంది.

మరుసటిరోజు తను ఇవతలికి ర
అతను కనిపించడం, తను చూడడం
పోయింది. ఆటోమేటిక్‌గా తను ఇవ
వస్తుంది. ఆటైములో అతను కనుపించిన
వెళ్తాడు. తనకుఆరోజంతా హుషారుగా వుం
రాత్రిల్లు అతని గురించి, అతని
గురించి, చూపులగురించి, ఆలోచిస్తూ ప
టుంది. మళ్లీమామూలే..ఇది ఒక దిన
మారింది.

ఏ కారణం చేతనైనా అతను కనిపి
పోతే తనకు దిగులుగా వుసూరుమన్న
వుంటుంది. ఏ పనిచేయడానికీ ఇష్టం వు
మనసంతా చేదుగా వుంటుంది. మళ్ళీ
కనిపించేవరకు..ఇలా.. ఎందుకు జరుగు

తన మనసేమిటో తనకు తెలీకుండా
తనకు చిన్నప్పుడే పెళ్ళయింది. అ
తనకు పదమూడు ఏళ్లు పెద్దవాళ్లు కుది
సంబంధం. మనసా, వాచా, కర్మణా
భర్తే దైవం, తొందరగానే పిల్లలు కలి
ముగ్గురు ఆడపిల్లలు ఒక అబ్బాయి.
పరాయి మొగాడి గురించి ఎప్పుడూ ఆ

బాకీ

"ఏమయ్యా సుబ్బారావ్ నా బా
సంగతి మరచిపోయావా"

"ఇంకా లేదండి"

కె.వి.మధుసూదనరావు

చలేదు.

అలాంటి వూహ తనకు కలు లేదు ఎప్పుడు. ఇదేమిటి ఇలా..అవుతుంది తనకు. పెళ్ళయ్యి ఇన్ని ఏళ్ల తరువాత, తన మనసు ఇంతగా కోరుకుంటుంది ...దేన్ని? అందమా? అతని చూపునా, నవ్వునా, దేన్ని కావాలంటుంది తన మనసు.

అతనెవరో తెలియదు పేరు తెలియదు ఏం చేస్తుంటాడో తెలియదు అతన్ని చూడకుండా వుండలేకపోతుంది తను. అతన్ని చూస్తే తనకు ఉత్సాహం వురకలు వేస్తుంది. మనసు పరవశిస్తుంది. ఎవ్వరికీ చెప్పుకోలేదు.

రాత్రి పగలు, మనసునిండా అతనే, వారాలు నెలలు. గడిచి సంవత్సరం అయ్యింది చూపులవరకే వున్నది.

కలుసుకోవాలని ఏ ప్రయత్నం చేయలేదు తను. కానీ వచ్చేటైము బాగా గుర్తు తనకు. ఆవేళకు ఎంత పనివున్నా వదిలి ఏదో పం

మీద బయటకు వస్తుంది. రాకుండావుండలేదు.

అలావుండడం తననుంచి కావడం లేదు. కళ్లు, కళ్లు కలుసుకుంటేగాని తృప్తిఉండదు. ఇంకో ఆర్నెల్లు గడిచినవి.

అనుకోకుండా బస్సుస్టాండులో కలిసాడు ఒకసారి. చూస్తూ నిలుచుంది తను. అతన్ని చూడగానే కళ్లల్లో మెరుపు. అతనికి తెలుసు కండ్ల బాష. దగ్గరగా వచ్చాడు. ఎక్కడికి వెళ్ళేరు అంటూ అడిగాడు. చిన్నగా నవ్వి వూరుకుంది తను.

ఇంటికేనా అంటూమళ్ళీ అడిగాడు. అవును అంది తను. ఒకే బస్సు ఎక్కేరు. ఆవిడ ప్రక్కగా నిలుచున్నాడు. పేరు అడగాలని వున్నది ,ఆమెకు కాని ఒక్కమాట పెదవి దాటి రావడం లేదు. మళ్ళీ ఇలాంటి అవకాశం రాక పోవచ్చు. మళ్ళీ కనిపించదేమో అన్నట్లుగా రెప్పవెయ్యడం మర్చిపోయి చూస్తున్నది. మనసులో ఎన్నో మాట్లాడలనివున్నది. కాని ఏంచేయగలదు గొంతు దాటి ఒక్కమాట రావడం లేదు.

చిక్కడపల్లి వచ్చేసింది ఇంకా తను దిగాలి. లేచి నిలుచుంది. అతను దిగాడు తనూ దిగింది. ఇంకా అడగాలి ఎలాగైనా..... అతను ఆగాడు ఒక్క క్షణం.

మీరు...ఏమీ అనుకోకుండా వుంటే మీ...పేరు చెప్పండి అంది.

అతను చెప్పేడు.

మీరు ప్రొద్దున్న ఎన్నిగంటలకు వెళ్తారు అంది.

పావుతక్కువ ఆరు అన్నాడు.


ఇంటిముందుకు వచ్చింది.

పొద్దునారున్నరకు మీరు ఇవతల వుండాలి అంటూ వెళ్ళిపోయ్యేడు.

సంతోషంతో వొళ్లంతా తేలిపోతుంది. కూనిరాగం గొంతు దాటి ఇవతలికి వస్తుంది. చాలా రోజుల తరువాత, తల్లిపాట విన్న పిల్లలు మమ్మీ ఏమిటి ఇంత హాపీగా వున్నావు అన్నారు. అంతే టక్కున నోరుమూసుకుంది.

ఆ రాత్రి నిద్దుర రాలేదు, అన్నం సహించలేదు. మనసంతా రాజు..రాజు.. కలవరిస్తుంది. ఎంత బాగుంది పేరు అనుకుంది.

తను తప్పుగా ఆలోచిస్తుంది. తన మనసు ఇంత బలహీనమా.... ఏమో అద్దంలాంటి మనసు పిల్లలది. తను బైట పడకూడదు ,తప్పు అను



కుంది రెండురోజులవరకు ఇవతలకు రాలేద కావాలని.

అతను నాలుగు సార్లు తిరిగేడు అటునుం ఇటు, ఇటునుంచి అటు, అయినా తను క పించలేదు అతనికి కావాలనే.

తనకు తెలుస్తూనే వుంది. కాని ఏంచేయ గలదు. గంటలైన ఆలోచించగలద అతనిగురించి. కళ్లుమూసుకుంటుంది నిద్దుర పోతున్నట్లు. మనసుహద్దులు దాట ఆలోచిస్తుంది.

తన మనసు తనమాట వినడం ఎప్పుడ మానేసింది. ఆలోచించకూడదు అనుకుంటుంది ఆలోచించకుండా వుండలేదు తను. ఇవేవీ తెల యని ఆమె భర్త దగ్గరగా వస్తే తనక సహించడం లేదు. రాత్రిళ్లు తలుపులు తీస కొని పరిగెత్తి పోవాలనిపిస్తుంది తనకు కూర్చున్నా, నిలుచున్నా ఏపని చేసిన తన మనసు కలవరిస్తుంది అతనికోసం. తనకు పిచ్చెవట్టేట్లుగా వున్నది. అతని ఆలోచనలతో.

బాగా చిక్కిపోయింది, దిగులుతో

ఎవ్వరికీ చెప్పుకోలేని పరిస్థితి. వంట్లో బాగుండలేదా అంటూ అడిగాడు భర్త ఆప్యా యంగా.

బాగానే వుంది అన్నది

మనసే బాగుండలేదు. అనుకుంది మన సులో బాధగా. చక్కనమ్మా చిక్కిన అందమే అన్నట్లుగా సన్నగా నాజూకుగా కనిపిస్తుంది అతని కంటికి. ఎంతగా ఆలోచించినా తన మనసు తనకు అర్థం కావడం లేదు. ఇలా చూడడం, ఆలోచించడం తప్పు అని తెలుసు అయినా తను తప్పు చేయడానికి సిద్ధం వున్నది. తప్పు చెస్తూన్నాననే ఊహ రావడం లేదు. పైగా చాలా సంతోషంగా వున్నది తనకు.

ఒక రోజు తనకు మంచి అవకాశ వచ్చింది అనుకోకుండా తన భర్త క్యాంపు వెళ్ళేడు. నాలుగు రోజులవరకూ రాడు. ఇంట్లో తనూ, పిల్లలే. రాత్రిపది తరువాత రమ్మ చెప్పింది అతన్ని.

తొందరగా వంటచేసి భోజనాలు పెట్టింది తనకు చాలా టెన్షన్‌గా వుంది. గొప్ప థ్రిల్ తనకు. మనసు పిచ్చిగా ఆలోచిస్తుంది. అంత లోనే భయం.

పెద్దామ్మాయి తనకు తలనొప్పిగా వున్న చదువుకోను అంటూ పడుకుంది తనకు చాల సంతోషంగా వున్నది.

ఇలాంటి రోజుకోసం తను ఎంతగానో ఎదురు చూసింది. ఎప్పుడు పది అవుతుందా, అంట చూడసాగింది. పది అయ్యింది. పన్నెండు అయ్యింది. అతనురాలేదు మరుసటి రోజు అతను. తనకు రావడం కుదురలేదని క్షమిం చమని ఈ రోజు తప్పకుండా వస్తానని చెప్పాడు. తను సరేనంది.

మళ్ళీ రాత్రి అయ్యింది. పదకొండుగంటల తరువాత మెల్లిగా తలుపు చప్పుడు వినిపిం చింది. తనువెళ్లితలుపులేసింది. అతను నవ్వుతూ ఎదురుగా. అతను రావడానికి ఒక్క అడుగు ముందుకు వేసేడు. వద్దు అంది. ఎందుకు పద అంటూ అతడు తోసుకుని వచ్చాడు. ప్లీజ్ ఆగండి దయచేసి వద్దు

మా పెద్దామ్మాయి మెలుకువగావుంది. తరు వాత రానా అంటూ అడిగాడు అతను.

"వద్దు" చెప్పింది! స్థిరంగా.

ఇందుకేనా రమ్మంది. ముఖం ముడుచుకు వెళ్ళాడు అతను. తలుపు లేసింది తను ఎందుకు వద్దన్నది అతన్ని అతనంటే చెప్పలేని ఇష్టం తనకు. తప్పు చెయ్యడానికి సిద్ధపడే రమ్మంది ఎలా వచ్చింది తన నోటినుంచి వద్దు అంటూ ఎందుకు పంపింది అతన్ని కావాలని కోరుకుని, అంటే తన మనసు దీనికి ఇష్టప డడంలేదు. ఎక్కడో తను తప్పు చెస్తున్నాననే భావన వుంది. తన మనసులో అందుకే ఆక స్మాత్తుగా వద్దు అంటూ హెచ్చరించింది అంతరాత్మ.

ఏదిఏమైనా తప్పు చెయడానికి కూడా ధైర్యం కావాలి. తను చెయ్యలేదు ఎక్కడో మారుమూల ఇది తప్పు అనిపించి పెద్దా మ్మాయి మెలుకువగా వుంది అని నోటికి వచ్చింది అప్రయత్నంగా. ఏది ఏమైనా తను పెద్ద ప్రమాదం తప్పించుకుంది. ఈ వయ స్సులో జీవితాంతం తనకు అపశృతిగా వుండేది. తప్పుచేసానే అని!

తన మనసేమిటో తనకు తెలియడం లేదు అప్పట్లో. ఇప్పుడు గుర్తుకు వస్తే తనకు నవ్వు వస్తుంది, తప్ప ఏమి అనిపించదు.

●*




ఆత్మరక్షణ

(లైసెన్స్ అవసరం లేదు)

60 రా ఆటోమేటిక్ ఫోల్డింగ్ పిస్టల్. క్రూర జంతువు దొంగల బారినుంచి మిమ్ములను మీరు కాపాడుక వచ్చును. పెద్ద శబ్దంతో మంటలను వెదజల్లుతుంది. కొత్త జోరో మోడల్ ధర రూ. 0/-లు మాత్రమే. (లెదర్‌కేస్, 100 బుల్లెట్లు ఉచితం) పోస్టేజీకి రూ.15/- అదనం దనంగా నూరు బుల్లెట్లకు రూ.10/లు. సంతృప్తి చెందని పక్షంలో డబ్బు వాపసు ఇ డును.

VISHAL TRAD RS (W-1)

P.B.NO.41, AG A FORT-3

